తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం   సూర్యాపేట   యాద్రాద్రి భువనగిరి
సోమవారం
22 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

## రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థుల

# డిపాజిట్ గల్లంతు



### -కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- భారతదేశంలో ఇండియా కూటమే గెలవనుంది
- హుజూర్ నగర్ నియోజకర్గంలో లక్ష మెజారిటీతో రఘువీర్ కానుక
- కష్టపడ్డ ప్రతీ ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటది
- ఎంపీగా గెలిచి అందరికీ అందుబాటులో ఉంటు అభివృద్ధికి పాటుపడతా..రఘువీర్
- సీపీఐ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు
- ఎన్నికల సన్నాహక సమావేశంలో భారీగా హాజరైన కార్యకర్తలు, అభిమానులు



**హుజూర్ నగర్, ఏప్రిల్ 21 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతూ అవుతున్నాయని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలో రాజీవ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సమావేశానికి నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్మారెడ్డి, మాజీమంత్రి కుందూరు జానా రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు, నల్గొండ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం లో కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన ధైర్యంగా **మిగతా 2లో..**




## జిల్లా మంత్రిపై దాడికి కుట్ర జరిగిందనేది

# శుద్ధ అబద్ధం



ఖమ్మం అర్బన్,ఎప్రిల్21(జనంసాక్షి): బీఆర్ఎస్ కార్యకర్త శ్రీనునాయక్ ను కాంగ్రెస్ గుండాలు హత్య చేయడాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు,ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సంతాపం తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై ప్రతినిత్యం భౌతికదాడులు జరుగుతున్నాయని,అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఎంపీ రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి ఆదివారం ఖమ్మం తెలంగాణ భవన్ లో విలేఖరులతో మాట్లాడారు.మహానేత కేసీఆర్ నెత్తురు చిందకుండా తెలంగాణ మహోద్యమాన్ని శాంతియుత పద్ధతుల్లో నడిపించి రాష్ట్రాన్ని సాధించి ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చారని వివరించారు.హింసకు,హత్యా రాజకీయాలకు తమ పార్టీ బీఆర్ఎస్, అధినేత కేసీఆర్ పూర్తి వ్యతిరేకమని,ప్రోత్సహించరని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.జిల్లా మంత్రిపై దాడికి కుట్ర జరిగిందని అనేది శుద్ధ అబద్ధమని, శాంతియుతంగా ఉండే ఖమ్మంలో ఇటువంటి కుట్రలు,దాడులకు తావు లేదనన్నారు.ఫోన్ ట్యాపింగ్ అనేది కూడా వట్టి మాటేనని, విచారణ జరిపించి నిజానిజాలను నిగ్గు తేల్చాలన్నారు.బీజేపీకి వ్యతిరేకంగా పార్లమెంట్ లోపల, బయట ప్రతి నిత్యం పోరాడే బీఆర్ఎస్ బీ టీమ్ కాదని,కాబోదని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.రైతు నల్ల చట్టాలు, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అధికారాలను కుదించడం,అదానీ అక్రమాలపై జేపీసీకి డిమాండ్ చేస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్,తమ పార్టీ నేత నామ నాగేశ్వరరావు పోరుసల్పిన విషయాలను ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.బీఆర్ఎస్ ఖమ్మం లోకసభ నియోజకవర్గ అభ్యర్థి నామ ఘన విజయం కోసం కొన్ని రోజులుగా విస్తృత ప్రచారం చేస్తున్నామని,అన్ని వర్గాల ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తున్నదని వివరించారు.నామ విజయం అప్పుడే ఖాయమైందని, భారీ మెజార్టీయే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.

# రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థుల డిపాజిట్ గల్లంతు



నిలబడిన్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారతదేశం దశ, దిశ ను నిర్ణయించేవి ఎన్నికలు అని పార్లమెంట్ ఎన్నికల తర్వాత భరాస పార్టీ అడ్రస్ లేకుండా పోతుందనీ 104 సీట్ల నుంచి 39 సీట్లు బారసకు ఇప్పుడు వచ్చినాయి. ఎంపీ ఎన్నికల తరువాత బారస పార్టీకి చెందిన 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారన్నారు. ఎంపీ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డి కి దేశంలోని అత్యదిక మెజారిటీ రావాలని కోరుతున్నట్లు తెలిపారు. సీపీఐ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతు ఇస్తున్నందుకు ధన్యవాదాలు మొన్న జరిగిన సమావేశంలో 145 మంది ఎంపీ లను సెస్పెండ్ చేశారు. కేంద్రంలో మరొకసారి బీజేపీ వస్తే భారతదేశం ప్రమాదంలో పడుతుంది. తొలి విడత జరిగిన పోలింగ్ లో స్పష్టమైన మెజారిటీ వస్తుందనీ ఇండియా కూటమిలో రాహుల్ జూన్ 9 న ప్రధానిగా ఎన్నిక కాబోతున్నాడు. బారస, బీజేపీ ఎంపీ అభ్యర్థులకు డిపాజిట్లు దక్కవు. రైల్వే,రహదారులపై పార్లమెంట్ లో నావంతుగా కృషి చేసాను. రాష్ట్రంలో ఎంపీ ఎన్నికల్లో సీపీఐ పార్టీ మద్దతు తెలిపినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హుజుర్ నగర్, కోదాడ నియోజకవర్గములను దేశంలోని ఆదర్శంగా తీర్చుదిద్దుతా, రామస్వామి గట్టు వద్ద 2160 ఇండ్ల నిర్మాణం కు 78 కోట్లు మంజూరు చేసినా, హుజుర్ నగర్ నియోజకవర్గములో ప్రతి లిఫ్ట్ ద్వారా నీళ్లు అందిస్తా, 7000 కొనుగోలు కేంద్రాల ధాన్యం కొనుగోలు చేస్తున్నాము. గడిచిన 4 నెలల సమయంలో హుజుర్ నగర్ నియోజకవర్గముకు అధిక నిధులు తెచ్చాను. మేము క్రికెట్ టీం లెక్క ఉండి రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్నాము. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినాడు ఆయన కాలంలో కూలిపోయిన్ది, కేసీఆర్ పిచ్చి మాటలు మానుకోవాలి. ఈ ఎలక్షన్ అయిపోయిన తర్వాత మిగిలి పోయిన పనులు పూర్తి చేస్తాను అని ఉత్తమ్ అన్నారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నల్గొండ కాంగ్రెస్ పార్టీ కి కంచుకోట సీపీఐ, కాంగ్రెస్ కలిస్తే ఇంకో పార్టీకి ఛాన్స్ ఉందా బీజేపీ ప్రభుత్వం మతతత్వ రాజకీయాలు చేస్తూ, మతాల మధ్య చిచ్చు పెడుతోంది ప్రాచీన, మధ్యయుగ కాలంలో జరిగిన ఘోర సంఘటనలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. గతంలో మోడీ మీద కేసులు ఉంటే కొట్టేసుకున్నాడు ప్రతిపక్ష నాయకులు మీద దాడులు జరుగుతున్నాయి. రాహుల్ గాంధీ సామాన్య మనిషి, వజ్రం లాంటి వారు. కరువు వచ్చేంది కేసీఆర్ వల్ల, కేసీఆర్ ప్రభుత్వంలో స్వేచ్ఛ లేదు. కేసీఆర్ ఇంకా భ్రమలో ఉన్నాడు.పార్టీ బతకాలి అంటే సిద్ధాంతం ఉండాలి. బారసకు సిద్ధాంతం లేదు. ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ పార్టీ కి, కాంగ్రెస్ పార్టీ కి మధ్య పోటీ ఉంది. ఎంపీ అభ్యర్థిగా నేను నిలబటం నా అదృష్టంగా భావిస్తూన్న, 20 రోజులు మ్యానిఫెస్టోను ప్రజలలోకి తీసుక వెళ్ళాలి. హుజుర్ నగర్ నియోజకవర్మును నుంచి లక్ష మెజారిటీ రావడం పెద్ద లెక్క కాదు. 24 వ తారుకున నామినేషన్ వేస్తున్న, అందరూ రావాలని కోరుతున్నా, ఎంపీ గా గెలిచిన తరవాత అందుబాటులో ఉండి అభివృద్ధి కోసం పాటు పడుతాను అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త షాదిఖానా నిర్మాణ పనులు నిలిపివేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మహమ్మద్ తాజుద్దీన్ సీరియస్

ఖమ్మం అర్బనన,ఎప్రిలన21(జనంసాక్షి)



మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కి పేరు వస్తుందని, సీక్వెల్ చెంతన గల రెండవ కొత్త షాదిఖానా నిర్మాణ పనులు నిలిపివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై ,బిఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనారిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్ తప్పు పట్టారు.ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల పట్ల వివక్ష చూపుతున్నదని,ముస్లిం మైనార్టీలపై ప్రేమను చూపి రెండవ షాదిఖాన కోసం విలువైన స్థలాన్ని ఇచ్చి. నిర్మాణ పనులకు నిధులు విడుదల చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్మాణ పనులను నిలిపివేసి ముస్లిం మైనార్టీలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని, నిరుపేద ముస్లిం మైనార్టీలకు ఉపయోగపడే రెండవ షాధీఖానా నిర్మాణ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చేపట్టాలని, రెండవ షాదిఖానా నిర్మాణ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టకపోతే రిలే నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.

## చిరుజల్లులతో చల్లబడిన వాతావరణం

మధిర ఆర్సి, ఫిబ్రవరి 21. (జనంసాక్షి)

మధిర మరియు పలు గ్రామాల్లో ఆదివారం చిరుజల్లులు పడటంతో ఒక్కసారిగా వాతావరణం చల్ల పడింది దీంతో ప్రజల్లో ఆనందం వెల్లివిరీచింది. గత కొన్ని రోజులుగా ఎండ, వేడిమితో తట్టుకోలేక అల్లాడుతున్న ప్రజానీకానికి ఈ చిరుజల్లులు ఊరటనిచ్చాయి. మండలంలో ఖమ్మంపాడు, దెందుకూరు చిలుకూరు గ్రామాలతో పాటు దాదాపుగా అన్ని గ్రామాల్లో వర్షం పడటంతో ఆ గ్రామాల్లో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. వేసవి కాలంలో మునుపేన్నడు లేనివిధంగా ఉష్ణోగ్రతలు ఉండడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఫ్యాన్లు కూలర్లు ఏసీలు కూడా ఈ వేడికి సరిగా పనిచేయకపోవడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. వేసవికాలం ప్రారంభంలోనే ఈ ఉష్ణోగ్రతలు ఉంటే మే నెలలో ఎలా తట్టుకోవాలి అని భయపడుతున్న ప్రజల కు ఈ వర్షం ఊరట నిచ్చింది.అంతేకాక భూమిలో కూడా కొంతవరకు పదును ఏర్పడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా గ్రామదేవతలకు బోనాలు ఎత్తిన మొక్కంపాడు తండావాసులు



**టేకులపల్లి, ఏప్రిల్ 21 (జనంసాక్షి):** టేకులపల్లి మండలంలోని మొక్కంపాడు తండా గ్రామంలో బొడ్రాయి శీతల పరమేశ్వరి ముత్యాలమ్మ విగ్రహల ప్రతిష్ట గత వారం రోజుల క్రితం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిత్యం నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా 9 వ రోజు అమ్మవార్లకు జరిగే కార్యక్రమాలలో ఆదివారం మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున మేళా తాళాలతో, డప్పు వాయిద్యాలతో అమ్మవారికి బోనాలు సమర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటికి ఒక బోనం ఎత్తుకున్న మహిళలు భారీ ఊరేగింపుతో బోనాలు,టెంకాయలు కోళ్లు సమర్పించారు. ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,భక్తులు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రాజకీయ నాయకులకు, అధికార యంత్రాంగానికి జర్నలిస్టుల విజ్ఞప్తి

ఖమ్మం టౌన్, ఏప్రిల్21(జనంసాక్షి)

రానున్న రోజుల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది.జర్నలిస్టుల ఆరోగ్యాలను, మీ ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని. మీ ప్రచారాలను ఉదయం 11 గంటల లోపల మీ ప్రచారాలను ముగించుకోగలరు.కొంతమంది నాయకులు మధ్యాహ్నం రెండు గంటలకి, మూడు గంటలకి మీడియా సమావేశాలు నిర్వహిస్తున్నారు.ఇలా మీడియా సమావేశాలు నిర్వహిస్తే ఎండ తీవ్రతకు తట్టుకోలేక కొంతమంది జర్నలిస్టు హాస్పిటల్ పాలయ్యారు, పాలౌతున్నారు.ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది జర్నలిస్టులు ఎండ తీవ్రతను తట్టుకోలేక సన్ స్ట్రోక్ తో హాస్పిటల్ పాలయ్యారు. జర్నలిస్టులు హాస్పిటల్లో పాలైతే, పట్టించుకునే నాధుడే కరువయ్యారు. జర్నలిస్టులను చిన్నచూపు చూస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు. జర్నలిస్టులు ప్రచారానికి వస్తే కనీసం నీళ్లు ఇచ్చే సౌకర్యానన్న ప్రజాప్రతినిధులు కల్పించండి. జర్నలిస్టులారా ఎండల తీవ్రతతో బాధపడకుండా అందరూ జాగ్రత్తగా ఉండండి. ఎంత కష్టపడి పనిచేసిన, ఏ యాజమాన్యం మనకు కిరీటం పెట్టదు. మన ఆరోగ్యం మన చేతిలో ఉంటుంది. జర్నలిస్టులను,జర్నలిస్టులు లాగా గుర్తించండి.

## తుమ్మల పై దాడి చేసే కుట్రదారులను గుర్తించి శిక్షించాలి: మునగాల బాలు డిమాండ్.

ఖమ్మం టౌన్, ఏప్రిల్21(జనంసాక్షి)

గడిచిన నాలుగు దశాబ్దాలుగా జిల్లాలో తనదైన స్టైల్ లో రాజకీయాలు చేస్తూ... తాను ఏ పార్టీలో కొనసాగిన ప్రజా ప్రయోజనాలే ప్రధమ కర్తవ్యంగా భావించి , జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై దాడికి కుట్ర చేయడం అత్యంత హేయమైన చర్యగా తుమ్మల అభిమానీ బాలు అభివర్ణించారు . పోలిసులు ఈ విషయంలో సోషల్ మీడియాలో వస్తున్న కథనలపై సుమోటగా తీసుకొని దర్యాప్తు చేసి దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు . తమ్మల అంటే రాజకీయాలకు అతీతాంగా వేలాదిమంది అభిమానులు ఉన్నారని , తుమ్మలను ఎవరైనా టచ్ చేయాలని చూస్తే జైలులో చిప్పకూడు తప్పదని హెచ్చరించారు . ఈ ప్రజాస్వామ్య దేశంలో ప్రజల కోసం పని చేస్తున్న రాజకీయ నేతలపై దాడులకు కుట్రలు పన్నడం అప్రజాస్వామికం , ఆటవికమని ఈ విషయంలో పోలీసులు విచారణను మరింత వేగవంతం చేసి దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని జిల్లా ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుతున్నారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు .

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ ఎంసెట్ నీట్ పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం ఆర్సి, ఏప్రిల్21(జనంసాక్షి)



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ ఎంసెట్ నీట్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు సుధాకర్ అధ్యక్షన జరిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వం రామిరెడ్డి గారు పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భవిష్య మెడికల్ అకాడమీ డైరెక్టర్ రామిరెడ్డి గారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్ నీట్ పరీక్షలు నిర్వహించడం మంచి పరిణామం అని విద్యార్థులకు ముందస్తుగా ఈ టెస్ట్ ను నిర్వహించడం వలన వారిలో ఉన్న భయాన్ని పోగొట్టి పరీక్షకు సంసిద్ధులు చేసేందుకు ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మోడల్ %జూూ్రాజజు%, నీట్ పరీక్ష గత 19సం.. లుగా నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ప్రముఖ విద్యా వేత్త చుక్క రామయ్య గారు దీనికి కన్వీనర్ గా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. ఖమ్మం జిల్లాలో మోడల్ %జూూ్రాజజు% 27,28,29 ఆన్లైన్ లో , మోడల్ నీట్ 26 వ తేదీన ఆఫ్ లైన్ లో నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. విద్యార్థులకు పోటీ ఈ పరీక్షలు అంటే బయం పోగెట్టేందుకే మరియు జాతీయ స్థాయి పరీక్ష అయినా నీట్ లో అవగాహన కల్పించేందుకు ఎస్ ఎఫ్ ఐ పరీక్ష నిర్వహిస్తుందని తెలిపారు. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో పరీక్ష పై అవగాహన కల్పించి ప్రధానంగా పేద విద్యార్థులకు ఈ పరీక్షలు పట్ల స్పష్టమైన అవగాహన కలిగి వుండేలా చేయడం కోసం ఎస్ఎఫ్ఐ ప్రయత్నం చేస్తుందని తెలిపారు. కావున దీనిని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోగలరని పిలుపునిచ్చారు. లిసంప్రదించాల్సిన నెంబర్లు 8465813109,,9100338254,7287990728, 9705962537మోడల్ %జూూ్రాజజు% (ఆన్లైన్) లో 27-28-29 వరకుమోడల్ నీట్ 26 వ తేదీనఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ జిల్లా కమిటీ సభ్యులు వెంకట్ నాయకులు వినోద్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మెజార్టీ కోసం పార్టీ శ్రేణులంతా కష్టపడాలి

## పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి



నల్గొండటౌన్, ఏప్రిల్ 21(జనంసాక్షి) నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా ఈ నెల 24న నల్లగొండలో నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో నామినేషన్ సందర్భంగా నల్లగొండ నియోజకవర్గ పార్టీ ముఖ్యులతో నిర్వహించిన సన్నాక సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేషన్ సందర్భంగా ఈనెల 24న ఉదయం 10 గంటలకు నల్గొండ పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గెలిపించుకున్న విధంగా పార్లమెంటు ఎన్నికల్లో రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ నియోజకవర్గ నుంచి 70 వేలకు పైగా మెజార్టీ తీసుకువస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇచ్చిన హామీని మనమంతా నిలబెట్టుకోవాలన్నారు.ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం పాత, కొత్త అందరం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఇప్పటివరకు వివిధ శాఖల ద్వారా నల్గొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలో రూ. 800 కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశాడని అన్నారు.అత్యధిక మెజార్టీ కోసం పార్టీ శ్రేణులంతా కష్టపడి పని చేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో వచ్చిన ఓట్లను దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థలలో పోటీ చేసే వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. 24న జరిగే నామినేషన్ కార్యక్రమానికి మంత్రులు, మాజీ మంత్రులు, పార్టీ ముఖ్య నేతలంతా హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్దే సుమన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిక్షం యాదవ్ పాల్గొని ప్రసంగించగా పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు

తుంగతుర్తి, ఏప్రిల్ 21 (జనం సాక్షి)
మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన గోరోజు అశోక్ (30) ఇటీవల మృతి చెందగా నిరుపేద కుటుంబానికి గ్రామస్తులు, మృతుడి పదవ తరగతి స్నేహితులు మేమున్నామంటూ అండగా నిలిచారు. మృతుడికి వృద్ధాప్యంలో ఉన్న తల్లి, నానమ్మ ఉన్నారు. ఎలాంటి ఆస్తిపాస్తులు లేని నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని వెంపటి గ్రామ వాట్సాప్ సోషల్ మీడియాలో ఆ గ్రామ యువకులు పోస్ట్ చేయగా గ్రామస్తులు, మృతుడి స్నేహితులు మనస్సుతో స్పందించి తమకు ఉన్నంతలో తల కొంత వేసుకొని 1,29,150 రూపాయలు,3 క్వింటాళ్ల బియ్యం బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం గ్రామస్తులు అందజేశారు. నిరుపేద కుటుంబానికి ముందుకు వచ్చి వారు ఆర్థిక సహాయం అందజేయడమే కాకుండా గ్రామస్తులతో మమేకమై అండగా నిలిచిన స్నేహితులను, గ్రామస్తులను మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగస్తులు,పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమీక్ష సమావేశ మీటింగ్ కు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

చింతలపాలెం (జనంసాక్షి)
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామం నుండి హుజూర్నగర్ లో నీటిపారుదల శాఖ మంత్రి నలమద ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగే కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమీక్ష సమావేశ మీటింగ్ కు కాంగ్రెస్ సీనియర్ నాయకులు,యువజన విభాగం నాయకులు,మహిళలు,కార్యకర్తలు వందలాదిగా తరలి వెళ్లారు.



## స్నేహితురాలి కుటుంబానికి చేయూత

చిట్యాల ఏప్రిల్ 21(జనం సాక్షి):
తమతో కలిసి చదువుకున్న స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలబడ్డారు చిట్యాల పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల 1995-96 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు. వివరాల్లోకి వెళితే చిట్యాల పట్టణానికి చెందిన కసిరెడ్డి ప్రభ తన కూతురు శ్రీజ వివాహం నిశ్చయమైంది. ఇందుకుగాను ప్రభతో కలిసి చదువుకున్న స్నేహితులు ఆర్థిక తోడ్పాటు అందించేందుకు ముందుకు వచ్చారు. వారంతా కలిసి సేకరించిన 26500 రూపాయలను తమ స్నేహితురాలు కూతురు వివాహానికి గాను అందించారు. అలాగే ఇంటర్మీడియట్ స్నేహితులు కూడా రూ.68964 లు సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో మూడ వెంకటాద్రి, అమరోజు దయానంద్, జొర్రీగల జ్యోతి, పెద్ద గొని మాధవి, మూడ ఉమారాణి,రేపాక సత్యనారాయణ, జమండ్ల నర్సిరెడ్డి, ఎ.భాగమ్మ, గుంటోజు అనంత చారి, ఎస్.సుజాత,జి.వెంకన్న,జి.ప్రభావతి, ఎన్.జ్యోతి , జయమ్మ,ఎం. కుమారస్వామి, అనిత, లింగయ్య, వినయ్, పరమేష్, రాఘవరెడ్డి, వర ప్రసాద్,పాల్గొన్నారు.

## మునిపంపులలో బిజెపి ఇంటింటి ప్రచారం

రామన్నపేట, ఏప్రిల్ 21 (జనంసాక్షి)
మండలంలోని మునిపంపుల గ్రామంలో భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామంలో ఇంటి ఇంటికి తిరుగుతు నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిఏసిఎస్ డైరెక్టర్ బిజెపి సీనియర్ నాయకులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి, డోగిపర్తి భాస్కర్, ఏలూరి రవి, యాదాసు లక్ష్మణ్, కూనూరు ఆంజనేయులు, చోల్లేటి చంద్రశేఖర్, కర్నాటి నరేష్, కర్నాటి రాము, బేతు ధర్మేందర్, దేవసరి భద్రయ్య, కొమ్ము యాదయ్య, కట్కూరి బిక్షపతి, కూనూరు సుధాకర్, కడగంచి జంగయ్య, సుర్వి హరిబాబు, గుండాల అంజయ్య, నరేష్, శుభకోటి శ్రీకాంత్ చారి, కట్కూరి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## లచ్చిరాం బావోజీ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



కొండమల్లేపల్లి ఏప్రిల్ 21 జనం సాక్షి : కొండమల్లేపల్లి మండలం కేంద్రంలోని మంత్రియ తండాకు చెందిన రమావత్ లచ్చిరాం బావోజీ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు ఆదివారం మంత్రియ తండాలో రమావత్ లచ్చిరాం బావోజీ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు అనంతరం ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రమావత్ లచ్చిరాం బావోజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రు నాయక్, కేసాని లింగా రెడ్డి,రమావత్ తులసి రామ్, బొడ్డుపల్లి కృష్ణ,తదితరులు ఉన్నారు.

## రైతు పక్షపాతి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని :జిట్టా నగేష్

చిట్యాల ఏప్రిల్ 21 (జనం సాక్షి):
కార్మిక, రైతు పక్షపాతి జహంగీర్ ను పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో ఆదివారం నాడు జరిగిన రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సీఐటీయూ) సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కార్మిక , రైతు అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సిపిఎం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి యం డి జహంగీర్ ను పార్లమెంటుకు పంపించాలని కోరారు.ఏళ్ళ మారయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సీఐటీయూ) నాయకులు అక్కెనపల్లి నాగయ్య,కల్లూరి నారాయణ రెడ్డి, బండారు శంకరయ్య,జడల మల్లేశం,బాతుక మల్లారెడ్డి,గుడిసె నాగయ్య, లెనిన్, ఐలయ్య , నర్సింహా, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ బెస్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ అవార్డు అందుకున్న వీరవెల్లి శ్రీలత

నేరేడుచర్ల (జనంసాక్షి )న్యూస్: ఊరికి ఒక స్పీకర్ ఇంటికొక ట్రైనర్ అన్న నినాదంతో ప్రతి ఒక్కరినీ చైతన్య పరుస్తూ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ ఏర్పడింది.నేరేడుచర్లకు చెందిన వీరవెల్లి శ్రీలత కోటేశ్వరరావు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ బెస్ట్ ట్రైనర్ అవార్డును ఆదివారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు.ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు ఈ అవార్డు ను అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023 సంవత్సరంలో వాసవి క్లబ్ లో ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ లో బెస్ట్ వనిత క్లబ్ అవార్డును అందుకున్నానని అయినప్పటికీ నేటి సమాజానికి తన వంతుగా ఏదైనా చేయాలన్న బాధ్యతతో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ లో బాధ్యతలు తీసుకొని సమాజానికి సేవ చేయడమే లక్ష్యమన్నారు.2024 సంవత్సరంలో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ నేరేడుచర్ల హరివిల్లు చార్టెడ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టారు. తనలాగే ఇంకా ఎంతోమంది ట్రైనర్లుగా తయారయ్యి సమాజంలో మార్పుని తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మ్యాజికల్ ట్రైనర్ రామ్, కమల్, సంధ్యారాణి , మమత, శశిరేఖ ,కృష్ణ ,కపిల్ దేవ్ పాల్గొన్నారు.బెస్ట్ అవార్డు అందుకున్న సందర్భంగా వాసవి వనిత క్లబ్ సభ్యులు ప్రముఖులు కుటుంబ సభ్యులు ఆమెకు అభినందనలు తెలిపారు.



## ద్వజ స్తంభ ప్రతిష్టాపన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

నిడమనూరు జనం సాక్షి ఏప్రిల్ 21

మండలంలోని వెంపాడ్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి ద్వజ స్తంభం ప్రతిష్టపన కార్యక్రమానికి నాగర్జున సాగర్ నియోజక వర్గ శాసన సభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరెడ్డి స్పూర్తి, యశ్వంత్ రెడ్డి,జెడ్పీటీసీ సభ్యురాలు నందికొండ రాజేశ్వరి, మట్టారెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర యూత్ నాయకులు యడవెల్లి వల్లభ్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మేరెడ్డి వెంకట్రాహులు, యడవెల్లి నరేందర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు అంకతి వెంకటరమణ, ముంగి శివమారయ్య, ఉన్నం చిన్న వీరయ్య, బత్తుల సుజయ్ ,బుర్రి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా కోదండ రామాలయ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం

## దివ్య మంగళ రూపాలను దర్శించి పులకించిన భక్తులు

నేరేడుచర్ల (జనంసాక్షి):

నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయం , దేవతామూర్తుల విగ్రహాలు,ధ్వజ స్తంభం ప్రతిష్టాపన మహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగాయి. దేవతామూర్తుల విగ్రహాల ప్రాణ ప్రతిష్ట అనంతరం దివ్య మంగళరూపాలలో దర్శనమిచ్చిన



కోదండ రాముడు, సీతా సమేత లక్ష్మణ, ఆంజనేయ స్వామి వారలను దర్శించుకుని భక్తులు తన్మయత్వం పొందారు. వేద పండితులు ఉప్పల ఫణీంద్ర శర్మ ,నెమ్మాని వెంకటరమణమూర్తి ల నేతృత్వంలో ఉదయం 7.30కి గణపతి పూజ , పుణ్యాహవాచనం ,గర్తన్యాసం,అనంతరం నిర్ణయించిన సుముహూర్తానికే 10.52 నిమిషాలకి యంత్రస్థాపన విగ్రహాల ప్రాణ ప్రతిష్ట అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. తదనంతరం భారీ క్రేన్ల సహాయంతో రాతి శిల ధ్వజస్తంభాన్ని నిలబెట్టారు. హాజరైన భక్తులందరూ రాగి,ముత్యం,పగడం,నవధాన్యాలు తదితర పూజా ద్రవ్యాలు ధ్వజస్తంభం నెలకొల్పిన స్థలంలో వేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అష్టబలి, కుంభ బలి అనంతరం స్వామివారల ఉత్సవ విగ్రహాలకు శాంతి కల్యాణం జరిపించారు. పట్టణ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బంధుమిత్రులు, పెద్ద ఎత్తున హాజరు కాగా దాతల సహకారంతో 15 వేల మందికి మహా అన్నదానం చేశారు.



## ఫ్రీడమ్ పార్కులో గల నిర్మాణ వ్యర్థాలను తొలగించాలి

ఖమ్మం టౌన్, ఏప్రిల్ 21(జనంసాక్షి)

గట్టయ్య సెంటర్లో కార్పొరేషన్ ఆఫీస్ సమీపంలో గల ఫ్రీడం పార్కులో నెల రోజులుగా వాకింగ్ టాక్ పై ఉన్న నిర్మాణ వ్యర్థాలను తొలగించకపోవడం కారణంగా వాకర్స్ క్రీడాకారులు అనేక అసౌకర్యాలు గురవుతున్నారని తక్షణమే వాకింగ్ టాక్ లో అడ్డంగా కుప్పలుగా పోసిన మట్టి, రాళ్ల కుప్పలను తొలగించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైఫ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ కోరారు. ఆదివారం నాడు మాస్ లైన్ ప్రతినిధి బృందం ఫ్రీడం పార్కును సందర్శించి అడ్డంగా ఉన్న నిర్మాణ వ్యర్థాలను పరిశీలించారు పార్కు పక్కనే గల బిల్డింగ్ మూత్రశాల నిర్మాణం కోసం నెల రోజుల క్రితం సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం కొరకు తోడిన మట్టి రాళ్ళను పార్కులో కుప్పగా పోసారని వర్క్ పూర్తయినప్పటికీ దారికి అడ్డంగా ఉన్న రాళ్లు రప్పలు మట్టిని కాంట్రాక్టు తొలగించకపోవడం సరికాదని ఆయన అన్నారు. తక్షణమే అధికారులు కలగజేసుకొని ఫ్రీడమ్ పార్కులో వాకర్ క్రీడా కారులకు అసౌకర్యం కలిగిస్తున్న వ్యర్థాలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు .

## కుంజా గోవులు కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ డ్రైవర్ల సంఘం హకీం బృందం

ఖమ్మం ఆర్సి, ఏప్రిల్21(జనంసాక్షి)

తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం భద్రాచలం కో కన్వీనర్ కుంజా రాఘవులు తండ్రి కంజా గోవులు పెద్దకర్మ ను భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం ఉమ్మడి పాడు గ్రామంలో ఆదివారం నిర్వహించారు . తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఖమ్మం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు యం డి.అబ్దుల్ హకీమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి టి. పంతులు , నాయకులు ఎం. బాబురావు , సుస్వేశ్వర రావు , యం డి. రఫీ , ఎస్ డి. యాకూబ్ , గౌరీ రాజుల రాములు , అబ్బు రాములు , పాషా, స్వామిత్ తదితరులు పాల్గొన్నారు.

## రాములమ్మ మృతి బాధాకరం

### మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



కొండమల్లేపల్లి ఏప్రిల్ 21 జనం సాక్షి : కొండమల్లెపల్లి మండల పరిధిలో గల పెండ్లిపాకల గ్రామానికి చెందిన తోటకూరి రాములమ్మ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు ఆదివారం పెడ్లిపాకల గ్రామంలో రాములమ్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు అనంతరం ఆమె కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాములమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆమె ఆత్మకు శాంతి చేకూరా లని ఆకాంక్షించారు వారితో పాటు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రు నాయక్, కేసాని లింగా రెడ్డి, రమావత్ తులసి రామ్, నేనావత్ శంకర్ నాయక్,పిల్లి పరిమేష్, నేతాళ్ల ఎల్లయ్య, ఎటెల్లి రాంబాబు, ఆంజ నేయు లు, కొండలు, వెంకటయ్య, అనిల్, రామాంజనేయులు, హరికృష్ణ, వెంకటేష్ తదితరులు ఉన్నారు

## వడదెబ్బతో మృతి చెందిన కూలీ కుటుంబానికి యువత చేయూత



నల్లగొండ, ఏప్రిల్ 21(జనంసాక్షి) వడదెబ్బ తగిలి మృతి చెందిన వ్యవసాయ కూలీ కుటుంబానికి యువత చేయూతనందించారు.

నల్గొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన గన్నేపాక కొండయ్య(48) కి వడ దెబ్బ తగిలి ఇటీవల మరణించాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. వారి కుటుంబం రోజూ కూలీ చేస్తేనే పూట గడిచే పరిస్థితి ఉండడంతో ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది గమనించి వారి ఆర్థిక దీనస్థితి చూసి మానవతా దృక్పథంతో స్పందించి గ్రామ యువకులు డాక్టర్ రామాచారి, కాశిమల్ల విజయ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజాలందరి సహాయ సహకారాలతో రూ.26000 నగదు, 25 కేజీల బియ్యాన్ని మృతుని భార్య చిట్టెమ్మ, కుమారులు లవ, కుశలకు ఆదివారం అందించారు.

# భువనగిరిలో బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ విజయం ఖాయం..

### సంకినేని వెంకటేశ్వరరావు...

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు

### సంకినేని సమక్షంలో భారీ చేరికలు..



తుంగతుర్తి ఏప్రిల్ 21 (జనం సాక్షి)

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ విజయం ఖాయమని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ తో కలిసి ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. ఈ మేరకు తుంగతుర్తి మద్దిరాల మండలాల్లోని టిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేసి సంకినేని సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు . ఈ మేరకు వారిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ 400 పైగా పార్లమెంటు స్థానాలు గెలుచుకొని మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయమని అన్నారు నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించి బిజెపి పార్టీ కి ఓట్లు వేసే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను ఆయా రాష్ట్రాలు అట్టి నిధులను పక్కదారి పట్టించి అట్టి పథకాలను తమ గొప్పలుగా ప్రచార చేసుకుంటున్నా యని విమర్శించారు. బిజెపి తోటే దేశం అభివృద్ధి సాధ్యమని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి అక్రమాలకు పాల్పడి రాష్ట్రాన్ని దివాలా తీయించిందని విమర్శించారు. ఎన్నికల ముందు అమలు కానీ అసాధ్యమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యా అని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీ. పెన్షన్ల పెంపు కొత్త రేషన్ కార్డులు ఏమయ్యాయని ప్రజలు కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని అన్నారు బిజెపి పార్టీ క్రిస్టియన్. ముస్లింలకు వ్యతిరేకం కాదని అన్నారు. 370 అధికరణ రద్దు. త్రిబుల్ తలాక్ లాంటి వాటిని రద్దుచేసి నా ఘనత మోడీకి దక్కిందన్నారు బిజెపి పాలనలో దేశం అని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఎక్కడ అవినీతి అక్రమాలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు బిజెపి పాలనలో భారతదేశం వైపు ఇతర దేశాలు చూడాలంటేనే వారికి వణుకు పుడుతుందని అన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు దేశం కోసం ఎలా పాటుపడతారు బిజెపి కార్యకర్తలు కూడా బీసీల ముద్దుబిడ్డ బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపియాలని కోరారు. అనంతరం మద్దిరాల తుంగతుర్తి నాగారం మండలాలు చెందిన కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు బిజెపి పార్టీలో చేరారు ఈ మేరకు వారిని సంకినేని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా. నాయకులు కాపా రవి. సంకినేని వరుణ్ రావు. సంకినేని రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు. బిజెపి పార్టీలో భారీ చేరికలు...ఈ మేరకు మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు అడ్వకేట్ తాళ్ల పెల్లి సత్యనారాయణ. ఎల్లబోయిన బిక్షం. బీర పూల నారాయణ తో పాటు వారి అనుచరులు మద్దిరాల జడ్పిటిసి కన్నా సూరాంబా తో పాటు పలువురు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సంకినేని సమక్షంలో బిజెపిలో చేరారు ఈ మేరకు వారిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు